TEJA NEWS
www.tejanews.com
www.tejanews.co.in

# సాక్షిత
తెలుగు దినపత్రిక
www.sakshithanews.com

AJEA
www.ajea.in
ALL JOURNALISTS & EDITORS ASSOCIATION

మేడ్చల్ | సంపుటి : 9 | సంచిక : 360 | పేజీలు : 8 | ఆదివారం మార్చ్ 15 2026 | వెల రూ. 5.00/-

## ఖర్గ్ ఐలాండ్‌పై అమెరికా దాడి చేసిన కొన్ని గంటల్లోనే.. యూఏఈలో అతిపెద్ద టెర్మినల్‌పై ఇరాన్ డ్రోన్ దాడి




యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ (యూఏఈ)లో అతిపెద్ద ఇంధన నిల్వల కేంద్రమైన పుజైరా ఓడరేవుపై ఇరాన్ డ్రోన్‌లతో దాడి చేసింది. దీంతో ఇక్కడ తీవ్ర మంటలు చెలరేగాయి. ఈ పుజైరా చమురు కేంద్రం ప్రపంచంలోనే పెద్దది కావడం గమనార్హం. ఇది హార్ముజ్ జలసంధికి వెలుపల ఉంటుంది. హార్ముజ్ జలసంధి మూసివేసినప్పటికీ ఈ పుజైరా ఇంధన నిల్వ కేంద్రం పోర్ట్ నుంచి చమురు ఎగుమతులు జరుగుంటాయి.ఇరాన్‌లోని ఖర్గ్ ఐలాండ్‌పై అమెరికా దాడి అనంతరం, కొన్ని గంటల్లోనే ఇరాన్ డ్రోన్ బాంబులతో విరుచుకుపడింది. ఈ దాడితో పుజైరాలో మంటలు, నల్లటి పొగ అలుముకుంది. అయితే ఇరాన్ డ్రోన్ తో దాడి జరపగా, ఆ డ్రోన్ ను పేల్చివేసినట్లు తెలుస్తోంది. ఈ డ్రోన్ శకలాలు పడిన ప్రాంతం నుంచి పొగలు వస్తున్నాయని స్థానిక అధికారులు చెబుతున్నారు.పుజైరా కీలక ఇంధన నిల్వ కేంద్రం కావడంతో ఇరాన్ దీనిని లక్ష్యంగా చేసుకుంది. పుజైరా ఆయిల్ డిపో, పోర్టుపై బాంబులు, మిసైళ్లతో దాడికి పాల్పడింది. దాడికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. వెంటనే అప్రమత్తమైన యూఏఈ పుజైరా చమురు పోర్టును తాత్కాలికంగా మూసివేసింది. చమురు ఎగుమతులు, దిగుమతులను నిలిపివేసింది. గల్ఫ్ దేశాల చమురు ఎగుమతులు, దిగుమతులకు ఇది ప్రధాన కేంద్రం. పుజైరా చమురు పోర్టును మూసివేస్తే భారత్, చైనా, పాకిస్థాన్ సహా వివిధ దేశాల్లో పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడే అవకాశం ఉంది.

## యుద్ధ ప్రభావం ప్రజలపై పడకుండా మేం చూస్తుంటే, కాంగ్రెస్ భయాందోళనలు సృష్టిస్తోంది: మోదీ తీవ్ర ఆగ్రహం





పశ్చిమాసియాలో ఉద్రిక్తతల ప్రభావం మనపై ఉందని, ఒక విధంగా యుద్ధం లాంటి పరిస్థితి కనిపిస్తోందని, ఇలాంటి తరుణంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా కేంద్ర ప్రభుత్వం సమర్థవంతంగా ముందుకు సాగుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ దేశంలో, ప్రజల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బాధ్యతారాహిత్యంతో వ్యవహరిస్తోందని విమర్శించారు.అసోంలోని సిల్చార్‌లో ప్రధానమంత్రి పర్యటించారు. ఇక్కడ నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధానికి సంబంధించి భారతీయుల్లో ఆందోళనలు సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. జాతీయ ప్రయోజనాల విషయంలో ఆ పార్టీ విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో భయాందోళనలు సృష్టించి తనను వేధించాలని చూస్తున్నారని అన్నారు.మనదేశ అభివృద్ధిని జీర్ణించుకోలేని శక్తుల చేతుల్లో కాంగ్రెస్ కీలుబొమ్మగా మారుతోందని ఆరోపించారు. అసోం ప్రజలు ఇక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీని ఎప్పుడో తరిమి కొట్టారని కితాబిచ్చారు. రానున్న ప్రతి ఎన్నికల్లో ప్రతి

## సీఎం రేవంత్ రెడ్డిని ఇఫ్తార్ విందుకు ఆహ్వానించిన మంత్రి అజారుద్దీన్



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ఇఫ్తార్ విందుకు ఆహ్వానించారు. పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన నేపథ్యంలో మార్చి 15వ తేదీన ఈ విందును ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రిని కలిసి ఆయన వ్యక్తిగతంగా ఆహ్వానం అందించారు.ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ స్పందిస్తూ, “గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఈ పవిత్ర రంజాన్ మాసంలో మార్చి 15న జరిగే ఇఫ్తార్ విందుకు ఆహ్వానించాను. ఈ పవిత్ర సమయం

## ఖర్గ్ ఐలాండ్‌పై దాడి... అమెరికాకు ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్



ఖర్గ్ ఐలాండ్‌పై అమెరికా దాడి నేపథ్యంలో, ఇరాన్ అగ్రరాజ్యానికి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఈ దాడిని తాము తీవ్రంగా పరిగణిస్తున్నామని తెలిపింది. దీనికి ప్రతీకారం తప్పనిసరిగా తీర్చుకుంటామని అమెరికాను హెచ్చరించింది. అమెరికాతో సంబంధం ఉన్న చమురు కంపెనీలపై దాడులు తప్పవని తెలిపింది. చమురు కంపెనీల మౌలిక సదుపాయాలను బూడిద కుప్పలుగా మారుస్తామని ప్రకటించింది.ఖర్గ్

## ఇరాన్ యురేనియంపై పుతిన్ ప్రతిపాదనకు నో చెప్పిన ట్రంప్!

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ చేసిన ఓ ప్రతిపాదనకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తిరస్కరించారు. ఇరాన్ శుద్ధిచేసిన యురేనియంను రష్యాకు తరలిస్తామని పుతిన్ ప్రతిపాదించగా, ట్రంప్ అంగీకరించలేదు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరువురు నేతలు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. యుద్ధంలో ఇరాన్‌కు



## తెలంగాణలో వంటగ్యాస్ కొరత లేదు: ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెలంగాణలో వంటగ్యాస్ కొరత లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజలు గ్యాస్ సిలిండర్ ధరలు పెరుగుతాయని లేదా కొరత ఏర్పడుతుందనే ఆందోళనతో ముందుగానే ఎక్కువగా బుక్ చేసుకుంటున్నారని, దీనితో సాధారణం కంటే రెట్టింపు సిలిండర్లు బుక్ అవుతున్నాయని తెలిపారు. తెలంగాణలో గృహ అవసరాలకు ఎలాంటి వంటగ్యాస్ కొరత లేదని, వాణిజ్య సిలిండర్ల కొరత మాత్రమే ఉందని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈరోజు ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో 810 మంది ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారని, ప్రస్తుత పరిస్థితులపై వారితో చర్చించామని మంత్రి తెలిపారు. తెలంగాణలో 1.3 కోట్ల మంది ఎల్పీజీ వినియోగదారు లు ఉన్నట్లు వెల్లడించారు. దీపం పథకం కింద 28 లక్షల మంది ఎల్పీజీని వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. గృహ వినియోగదారులు ప్రతి నెల 60 లక్షల సిలిండర్లు ఉపయోగిస్తున్నట్లు చెప్పారు.



## మంత్రి లోకేశ్ ఇంట సంబరాలు... ఘనంగా దేవాన్ష్ పంచెకట్టు వేడుక

ఏపీ మంత్రి నారా లోకేశ్ ఇంట్లో పండుగ వాతావరణం నెలకొంది. ఆయన కుమారుడు నారా దేవాన్ష్ పంచెకట్టు (ధోతీ) వేడుకను శనివారం కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంతోషకరమైన విషయాన్ని లోకేశ్ స్వయంగా సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. తన కుమారుడు భారతీయ సంప్రదాయాలను స్వీకరించడం చూసి గర్వపడుతున్నానని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.ఈ వేడుకకు సంబంధించిన ఫోటోలను కూడా లోకేశ్ పంచుకున్నారు. “ఈ రోజు మా కుటుంబ సభ్యులు, సన్నిహిత బంధువులు అందరం కలిసి దేవాన్ష్ ధోతీ వేడుకను జరుపుకున్నాం. దేవాన్ష్ పెరిగి పెద్దవాడవుతూ మన సంప్రదాయాలను ఇంత మధురమైన రీతిలో స్వీకరించడం చూడటం మా అందరికీ గర్వకారణం. ఈ ప్రత్యేకమైన ఘట్టం నేపథ్యంలో, దేవాన్ష్‌కు జీవితాంతం సంతోషం, విజయం కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను” అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.ఈ వేడుకలో దేవాన్ష్ పంచెకట్టులో సంప్రదాయబద్ధంగా కనిపించాడు. లోకేశ్ పంచుకున్న ఫోటోలు ప్రస్తుతం



## మాది పీపుల్ ఫ్రెండ్లీ ప్రభుత్వం... ప్రజల కోసం ఎక్కడికైనా వస్తా: పవన్ కల్యాణ్

తమది ‘పీపుల్ ఫ్రెండ్లీ ప్రభుత్వం’ అని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పనిచేస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఆయన అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు నియోజకవర్గంలోని మారుమూల గిరిజన గ్రామం నందిగరువులో పర్యటించారు. ఈ సందర్భంగా గిరిజనులతో



సాక్షితే
తెలుగు దినపత్రిక

# మాది పీపుల్ ఫ్రెండ్లీ ప్రభుత్వం... ప్రజల కోసం ఎక్కడికైనా వస్తా: పవన్ కల్యాణ్

(మొదటి పేజీ తరువాయి)

'మాట-మంతి' కార్యక్రమం నిర్వహించి, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. "గత ప్రభుత్వంలో కనీసం సమస్యలు చెప్పుకోవడానికి కూడా ప్రజలు భయపడేవారు. కానీ ఇప్పుడు ప్రభుత్వ యంత్రాంగమే మీ గడప వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకునేలా పాలనను ప్రక్షాళన చేశాం. మీరు కష్టాలు చెప్పుకోవడానికి రోడ్ల మీదకు రాకముందే వాటిని పరిష్కరించడానికి మేము సిద్ధంగా ఉన్నాం" అని భరోసా ఇచ్చారు.గత ప్రభుత్వం నిధులు మళ్లించడం వల్లే ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని పవన్ కల్యాణ్ ఆరోపించారు. "జలజీవన్ మిషన్ పథకంలో రూ.4 వేల కోట్లు దుర్వినియోగం చేశారు. కానీ మేము అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే ఏజెన్సీ గ్రామాల్లో 460 కిలోమీటర్ల మేర రోడ్లు నిర్మించాం. గిరి శిఖర గ్రామాల్లో గర్భిణీలు పడుతున్న డోలీ కష్టాలు ఇక కనిపించకూడదన్నదే మా లక్ష్యం" అని వివరించారు. కేవలం 40 గడపలున్న నందిగరువు గ్రామానికి రూ.2 కోట్లతో రోడ్డు నిర్మించిన విషయాన్ని గుర్తుచేశారు.జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని లక్షలాది మంది మధ్య కాకుండా, 70 ఏళ్లుగా రోడ్డుకు నోచుకోని మారుమూల గిరిజన గ్రామంలో జరుపుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని పవన్ అన్నారు. "ఈ ప్రాంతంలో కూటమి అభ్యర్థులు గెలవకపోయినా మేము ఎక్కడా వివక్ష చూపించం. మీరు ఓట్లు వేశారా లేదా అని చూడకుండా, మీరు బాగుండాలనే పనిచేస్తాం. మావోయిస్టుల ప్రాబల్యం ఉన్న ఇలాంటి ప్రాంతాలకు రావడానికి నాయకులు భయపడతారేమో కానీ, ప్రజల కోసం పనిచేసే నాకు ఎలాంటి భయాలు లేవు" అని స్పష్టం చేశారు.'మాట-మంతి'లో భాగంగా గ్రామస్థులు ప్రస్తావించిన పలు సమస్యలకు పవన్ కల్యాణ్ అక్కడికక్కడే పరిష్కారాలు చూపారు. ఓనూరు పాఠశాల మరమ్మతులు, కొత్తపాలెం గ్రామానికి 1.6 కి.మీ. రోడ్డు మంజూరు, అసంపూర్తిగా ఉన్న పాఠశాల, అంగన్‌వాడీ భవనాల పూర్తికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గిరిజనుల హక్కులకు భంగం వాటిల్లకుండా అభివృద్ధి చేసి చూపిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## సీఎం రేవంత్ రెడ్డిని ఇఫ్తార్ విందుకు ఆహ్వానించిన మంత్రి అజారుద్దీన్

(మొదటి పేజీ తరువాయి)

అందరిలో శాంతి, కృతజ్ఞత, ఐక్యతను తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను," అని పేర్కొన్నారు.రంజాన్ మాసంలో ముస్లింలు కఠిన ఉపవాస దీక్షలు పాటిస్తారు. సూర్యాస్తమయం తర్వాత ఉపవాసాన్ని విరమించే ప్రక్రియనే ఇఫ్తార్ అంటారు. ఈ మాసంలో నాయకులు, ప్రముఖులు మత సామరస్యాన్ని పెంపొందించేందుకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగానే మంత్రి అజారుద్దీన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

## యుద్ధ ప్రభావం ప్రజలపై పడకుండా మేం చూస్తుంటే, కాంగ్రెస్ భయాందోళనలు సృష్టిస్తోంది: మోదీ తీవ్ర ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రం కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతుందని అన్నారు. అసోం పట్ల లేదా దేశం పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. కానీ మోదీని ఎలా విమర్శించాలో, అబద్ధాలు చెప్పి ప్రజలను ఎలా తప్పుదారి పట్టించాలో తెలుసని ఎద్దేవా చేశారు.కొద్దిరోజుల క్రితం ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సదస్సులో యూత్ కాంగ్రెస్ నాయకులు చొక్కాలు విప్పి నిరసన తెలిపిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కూడా ప్రధాని స్పందించారు. వారి చర్యను యావత్ దేశం ఖండించిందని అన్నారు. ఓటమితో నిరాశ చెందిన కాంగ్రెస్ పార్టీ దేశం పైనే దాడికి దిగిందని మండిపడ్డారు. నిరాశతో దుస్తులు చించుకోవడం తప్ప వారికి మిగిలిందేమీ లేదని అన్నారు.

## ఖర్గ్ ఐలాండ్‌పై దాడి... అమెరికాకు ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఐలాండ్‌పై అమెరికా దాడిని ధృవీకరించిన ఇరాన్, చమురు మౌలిక సదుపాయాలకు మాత్రం ఎలాంటి నష్టం జరగలేదని తెలిపింది. ఈ దాడిపై ఇరాన్ సాయుధ దళాల కార్యాలయం ప్రతినిధి ఒక ప్రకటనలో స్పందించారు. తమ చమురు మౌలిక సదుపాయాలపై జరిగిన దాడిని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో అమెరికాతో సంబంధం ఉన్న మౌలిక సదుపాయాలను తుడిచిపెట్టేస్తామని హెచ్చరించారు.ఖర్గ్ ఐలాండ్... చమురుకు సంబంధించి ఇరాన్‌కు వ్యూహాత్మక హబ్. ఇరాన్ నుంచి ఎగుమతి అయ్యే దాదాపు 90 శాతం చమురు ఇక్కడే ప్రాసెస్ అవుతుంది. ఇలాంటి స్థావరంపై యూఎస్ సెంట్రల్ కమాండ్ తన ఆదేశాల మేరకు దాడి చేసిందని ట్రంప్ పేర్కొన్నారు. అయితే ఇక్కడి ముడి చమురు సదుపాయాల జోలికి మాత్రం వెళ్లలేదని, కేవలం సైనిక స్థావరాలనే దెబ్బతీశామని చెప్పారు. హార్ముజ్ జలసంధి వద్ద నౌకలను అడ్డుకుంటే చమురు సదుపాయాలను కూడా లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తామని ట్రంప్ హెచ్చరించారు.

## ఇరాన్ యురేనియంపై పుతిన్ ప్రతిపాదనకు నో చెప్పిన ట్రంప్!

(మొదటి పేజీ తరువాయి)

పరిమితస్థాయిలో రష్యా సహకరిస్తుందనే వార్తల నేపథ్యంలో ఇరువురు నేతలు సంభాషించుకున్నారు.రష్యా నుంచి ఇలాంటి ప్రతిపాదన ఇదే మొదటిసారి కాదని అమెరికా చెబుతోంది. ఇంతకుముందు కూడా పుతిన్ ఇలాంటి ప్రతిపాదనలు చేశారని అమెరికా ప్రతినిధి ఒకరు వెల్లడించారు. యురేనియం సురక్షితంగా ఉండేలా చూసుకోవాలనేది అమెరికా వైఖరి అని తెలిపారు. మరోవైపు, పుతిన్ చేసిన ప్రతిపాదనకు ఇరాన్ కూడా అంగీకరించే అవకాశం లేదని తెలుస్తోంది. యుద్ధానికి ముందు అమెరికాతో జరిగిన చర్చల సమయంలో కూడా ఇరాన్ ఇటువంటి అంశాలను అంగీకరించలేదని తెలుస్తోంది.

## మంత్రి లోకేశ్ ఇంట సంబరాలు... ఘనంగా దేవాన్ష్ పంచెకట్టు వేడుక


(మొదటి పేజీ తరువాయి)

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పలువురు ప్రముఖులు, అభిమానులు దేవాన్ష్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.ఇక, ఈ విశిష్ట వేడుకకు సీఎం చంద్రబాబు, నారా భువనేశ్వరి దంపతులు హాజరై మనవడికి దీవెనలు అందించారు. అటు, దేవాన్ష్ తాతయ్య నందమూరి బాలకృష్ణ, అమ్మమ్మ వసుంధర కూడా హాజరై మనవడి పంచెకట్టు వేడుకను సంతోషంగా తిలకించారు.ఇక బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాడు. తెలుగు సంప్రదాయం ప్రకారం మోక్షజ్ఞ మేనమామ హోదాలో దేవాన్ష్ కు కొత్త దుస్తులు బహూకరించాడు.




## తెలంగాణ రాష్ట్రంలో ఆల్‌టైమ్ గరిష్ఠానికి విద్యుత్ వినియోగం

తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ వినియోగం రికార్డు స్థాయికి చేరుకుంది. రాష్ట్రంలో ఈ నెల 13వ తేదీన 341 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరిగింది. దీనితో తెలంగాణలో వినియోగం ఆల్ టైమ్ గరిష్ఠానికి చేరుకుంది. వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు అధికం కావడం, వ్యవసాయ రంగానికి విద్యుత్ వినియోగం పెరగడంతో రాష్ట్రంలో రోజురోజుకీ విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. ఇదిలా ఉండగా, రాష్ట్రంలో భవిష్యత్తు అవసరాలకు సిద్ధంగా ఉన్నట్లు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందిలేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసిన సిబ్బందికి ఆయన అభినందనలు తెలియజేశారు.



# రంజాన్ వేళ పాకిస్థాన్‌లో భగ్గుమంటున్న పెట్రోల్, డీజిల్ ధరలు

పవిత్ర రంజాన్ మాసం వేళ పాకిస్థాన్‌లో ఇంధన ధరలు భారీగా పెరగడం సామాన్య ప్రజల నడ్డి విరుస్తోంది. ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను లీటర్‌పై ఏకంగా 55 రూపాయల మేర పెంచింది. దాంతో పెట్రోల్ ధర లీటర్ రూ.321కి పెరిగింది. డీజిల్ ధర కూడా అదే స్థాయిలో భగ్గుమంటోంది. ఈ పరిణామంతో దేశవ్యాప్తంగా రవాణా ఛార్జీల నుంచి నిత్యావసరాల ధరల వరకు అన్నింటిపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఇంధన ధరల పెంపు మధ్యతరగతి కుటుంబాలు, రోజువారీ కూలీలపై పెనుభారం మోపుతోందని 'డాన్' పత్రిక తన నివేదికలో వెల్లడించింది.రంజాన్ మాసంలో సాధారణంగానే కుటుంబ బడ్జెట్‌లు ఒత్తిడికి గురవుతాయి. ఇలాంటి సమయంలో ప్రభుత్వం ఉపశమనం కల్పించాల్సింది పోయి, ధరలు పెంచడంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈద్ పండుగ ఖర్చుల కోసం సిద్ధమవుతున్న తరుణంలో ఈ భారం వారి కొనుగోలు శక్తిని దెబ్బతీస్తోందని నివేదిక పేర్కొంది. పాకిస్థాన్ ఎక్కువగా ఇంధన దిగుమతులపై ఆధారపడటంతో అంతర్జాతీయ మార్పులు దేశీయ ధరలను కుదిపేస్తున్నాయి. ధరల పెంపు ప్రకటన వెలువడిన గంటల వ్యవధిలోనే దేశంలోని కరాచీ, పెషావర్ వంటి ప్రధాన నగరాల్లో రవాణా ఛార్జీలు పెరిగాయి. దీంతో ప్రజా రవాణాపై ఆధారపడే లక్షలాది మంది రోజువారీ



ఖర్చులు అమాంతం పెరిగాయి. ఇంధన ధరలు పెరిగిన వెంటనే వ్యాపారులు నిత్యావసరాల ధరలను పెంచుతున్నారని, మరోవైపు పెషావర్‌లో పెట్రోల్ అమ్మకాలు కూడా గణనీయంగా తగ్గినట్లు డీలర్లు చెబుతున్నారు. ఈ పరిణామాలతో ప్రజల ఆర్థిక ఇబ్బందులు మరింత తీవ్రమయ్యాయి.గమనిక: పైన తెలిపిన ధరలు పాకిస్థానీ రూపాయల్లో.

## రెండు ఎల్పీజీ నౌకలు హార్ముజ్‌ను దాటాయి... వంటగ్యాస్‌కు ఇబ్బంది లేదు: కేంద్ర ప్రభుత్వం

భారతదేశ జెండాలు కలిగిన రెండు ఎల్పీజీ నౌకలు శనివారం సురక్షితంగా హార్ముజ్ జలసంధిని దాటాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో ఈ జలసంధిని ఇరాన్ మూసివేసిన విషయం తెలిసిందే. దీనితో హార్ముజ్‌కు ఇరువైపుల వందలాది నౌకలు నిలిచిపోయాయి. భారత ప్రభుత్వం సంప్రదింపుల నేపథ్యంలో, భారత జెండాలు కలిగిన నౌకలు వెళ్లడానికి ఇరాన్ అంగీకరించింది. ఈ క్రమంలో రెండు నౌకలు హార్ముజ్‌ను దాటాయి.శివాలిక్, నందాదేవి పేరు గల నౌకలు గుజరాత్‌లోని ముంద్రా, కాండ్లా పోర్టుల వైపు వస్తున్నాయని షిప్పింగ్ మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా తెలిపారు. ఈ నౌకల్లో సుమారు 92 వేల టన్నుల ఎల్పీజీ ఉందని, మార్చి 16 లేదా 17వ తేదీన ఇవి భారత్‌కు చేరుకునే అవకాశం ఉందని వెల్లడించారు.

**వంట గ్యాస్ విషయంలో ఇబ్బంది లేదు**

గృహ వినియోగదారులకు వంట గ్యాస్ విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని కేంద్రం హామీ ఇచ్చింది. ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని సూచించింది. అవసరం లేకున్నా చాలామంది ఆందోళనతో బుకింగ్ చేస్తున్నారని, అలాంటి చర్యలకు దూరంగా ఉండాలని కోరింది. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలని రాష్ట్రాలని కోరినట్లు కేంద్రం తెలిపింది. ఆకస్మిక తనిఖీలు కూడా నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది.వాణిజ్య సిలిండర్ల కొరతపై కూడా కేంద్రం స్పందించింది. ప్రాధాన్యత క్రమంలో వాణిజ్య సిలిండర్లు సరఫరా చేస్తున్నట్లు తెలిపింది. ఎల్పీజీని అక్రమంగా నిల్వ చేసిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించింది. ఎల్పీజీ సరఫరాలో గృహాలు, ఆసుపత్రులు, హాస్టళ్లకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపింది. బుకింగ్ కోసం గ్రామాల్లో 45 రోజులు, పట్టణాల్లో 25 రోజుల కనీస గడువు ఉందని గుర్తు చేసింది.గల్ఫ్‌లో ఉండిపోయిన భారతీయ నౌకలు సురక్షితంగా ఉన్నాయని కేంద్రం తెలిపింది. అందులోని సిబ్బంది కూడా సురక్షితంగా ఉన్నట్లు వెల్లడించింది. హార్ముజ్ జలసంధి పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నట్లు తెలిపింది. నావికుల కుటుంబ సభ్యులకు సమాచారం ఎప్పటికప్పుడు చేరవేస్తున్నామని తెలిపింది.



సాక్షిత
తెలుగు దినపత్రిక
మార్చ్ | ఆదివారం | 15 | 2026


# ఉత్తమ అధికారులు ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతారు జిల్లా సాహితీ కళా వేదిక

**సాక్షిత వనపర్తి :**

ఉత్తమ అధికారులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు.ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన వనపర్తికి చెందిన రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ లో జాయింట్ డైరెక్టర్ పనిచేసిన జన్ను వెంకటరమణను శనివారం సాహితీ కళా వేదిక ప్రతినిధులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆయన స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఉత్తమ అధికారిగా 37 సంవత్సరాల పాటు పనిచేసిన వెంకటరమణ ఎక్కడ ఎలాంటి ఆరోపణలు లేకుండా అధికారుల ప్రజాప్రతిధుల ప్రశంసలను అందుకున్నారని కొనియాడారు.ఆయన ఉద్యోగ జీవితం పలువురికి స్ఫూర్తివంతమని పేర్కొన్నారు.ఈనాటి కార్యక్రమంలో కళావేదిక ప్రతినిధులు బైరోజు చంద్ర శేఖర్, బండారు శ్రీనివాస్,ఆర్డీఎస్



సంస్థ నిర్వాహకురాలు చిన్నమ్మ థామస్,గంధం నాగరాజు ,గ్రామ భారతి నిర్వాహకుడు కరుణాకర్ గౌడ్,శ్రీలక్ష్మి,అరుణ, మింటూ ,కల్పన, ముబీన, దివ్య భారతి తదితరులు పాల్గొన్నారు.

# 50వ.డివిజన్ అశోక్ నగర్ అంగన్వాడీ సెంటర్ లో ఉపాధ్యాయురాలు లక్ష్మి ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం

**50వ.డివిజన్ కార్పోరేటర్ ధూళికట్ట సతీష్.....**

**సాక్షిత పెద్దపల్లి :**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 50వ. డివిజన్ అశోక్ నగర్ అంగన్వాడీ సెంటర్ లో ఉపాధ్యాయురాలు లక్ష్మి ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 59వ. డివిజన్ కార్పొరేటర్ బాలసాని తిరుపతి గౌడ్ తో పాటు నన్ను ఆహ్వానించగా, సెంటర్ కు వెళ్లి చిన్నారులకు అన్నప్రాసన చేయించి, అక్షరాభ్యాసం ప్రారంభింపజేయడం జరిగింది.ఈ సందర్భంగా ధూళికట్ట సతీష్ మాట్లాడుతూ... నన్ను ఈ కార్యక్రమానికి ఆహ్వానించినందుకుగాను నాకు ఎంతో సంతోషంగా ఉందని, చిన్నారుల భవిష్యత్తు బలంగా ఉండాలంటే బాల్యంలోనే మంచి ఆహారం, ఆరోగ్యం, విద్య చాలా ముఖ్యమని తెలిపారు.అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల అభివృద్ధికి ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయని, ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో విద్యాపట్ల ఆసక్తి పెంచుతాయని అన్నారు. చిన్నారులు చదువులో




రాణించి భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే అంగన్వాడీ టీచర్లు పిల్లల అభివృద్ధికి చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.

# మన ఇంటిలాగానే, మన కార్యాలయాన్ని కుడా శుభ్రంగా తీర్చిదిద్దాలి...

**నగర మేయర్ మహంకాళి స్వామి....**

**సాక్షిత పెద్దపల్లి /గోదావరిఖని :**

రామగుండం మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఆవరణ సుందరంగా తీర్చిదిద్దాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణ శుభ్రపరిచే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటా ,బయటా స్వచ్ఛంగా ఉంచుకోవాలనే ఆలోచనతో కార్యాలయ ఆవరణ పరిశుభ్ర పరిచే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు . నిత్యం వందలాది ప్రజలు సందర్శించే నగర పాలక సంస్థ కార్యాలయం పరిసరాలు పరిశు భ్రంగా ఆహ్లాద కరంగా కార్పొరేట్ కంపనీ కార్యాలయం తరహాలో ఉంచాలని, కార్యాలయం చుట్టూ ప్రకృతి రమణీయమైన ఉద్యానవనాలు పెంచాలని అన్నారు. కార్యాలయం లోపల కూడా చిత్తు కాగితాలు , ఫైళ్ళ దొంతరలు లేకుండా అల్మారా లలో సర్దుకోవాలని, అమృత్ మిత్ర ల సహకారంతో కార్యాలయం చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించారు. కాగా అంతకు ముందు డిప్యూటీ మేయర్ పాత పెల్లి ఎల్లయ్య, స్థానిక కార్పొరేటర్ చిదురాల నాగరాజు తో కలిసి తెల్లవారుఝామున ఆయన 52వ. డివిజన్ కళ్యాణ్ నగర్ , కాకతీయ నగర్ లలో పర్యటించారు , ఊర్వశి థియేటర్ సమీపంలో కొనసాగుతున్న మురుగు నీటి కాలువల్లో పూడిక తొలగింపు పనులను పరిశీలించారు. కాలువ పరిసర ప్రాంత వాసులతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పెద్ద కాలువ నుండి దుర్గంధం రాకుండా 2-ఎ మోరీ వరకు బాక్స్ డ్రెయిన్ నిర్మాణం చేపట్టడానికి నిధులు మంజూరు చేయించి, సాధ్యమైనంత త్వరలో పనులు పూర్తి చేయిస్తామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారని అన్నారు. తమ వీధిలో రోడ్డు సరిగా లేదని కొంత మంది దృష్టికి తీసుకురాగా రెండు నెలల్లో రోడ్డు నిర్మాణం పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. ఎట్టి పరిస్థితుల్లోను ప్రజలు చెత్త బహిరంగ ప్రదేశాలలో, కాలువల్లో పడ వేయకూడదని



మునిసిపల్ సిబ్బందికి అందించి సహకరించాలని కోరారు.యాభయ్ రూపాయలు చెల్లిస్తే నెలంతా చెత్త తీసుకువెళ్లడానికి మునిసిపల్ సిబ్బందికి ఇంటి ముందు వస్తున్న నేపథ్యంలో చెత్త బయట పడవేసే వారికి ఇక ముందు జరిమానాలు విధించడం జరుగుతుందని, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆశయం మేరకు స్వచ్ఛ రామగుండం సాధన లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు.కాగా ఈ సందర్భంగా ఇందిరమ్మ పథకం కింద ఇల్లు నిర్మించుకుంటున్న లబ్దిదారు వెంకటేష్ ను అభినందించారు . ఇందిరమ్మ ఇల్లు పథకం అమలు చేయడాన్ని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్.రాజ్ ఠాకూర్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని అన్నారు. మొదటగా స్థలం ఉండి ఇల్లు లేనివారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయిస్తున్నారని అన్నారు . స్థలం లేని వారికి స్థలం చూయించి ఇల్లు నిర్మించే ప్రయత్నం కూడా కొనసాగుతున్నదని అన్నారు. డిప్యూటీ మేయర్ పాత పెల్లి ఎల్లయ్య, పలువురు కార్పొరేటర్ లతో పాటు నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎస్.ఇ. గురువీర , ఇ ఇ. పి.వి రామన్ , డి.ఇ షాభాజ్ , ఎ.ఇ లు తేజస్విని , జమీల్ , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , మెప్మా సి ఓ లు , ఆర్ పి లు పాల్గొన్నారు.

## వాసవి ఆర్య వైశ్య సంఘం" కమిటీకి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ...

**సాక్షిత :**

మేడ్చల్ గుండ్ల పోచంపల్లి లోని "హమ్ టామ్" కన్వెన్షన్ నందు నిర్వహించిన వాసవి ఆర్య వైశ్య సంఘం కొంపల్లి ఉ సుచిత్ర నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకరోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నా గెలుపుకు నా వెంట ఉండి నా గెలుపులో కీలకపాత్ర పోషించిన ఆర్యవైశ్య సంఘం సభ్యులకు, సంఘం అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ గుప్తా, ఎమ్మెల్సీ బగ్గరపు దయానంద్, వైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత, ఐవిఎఫ్




తెలంగాణ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, సంఘం అధ్యక్షులు చిట్టీమిల్లా శ్రీనివాస్ గుప్తా, కార్యదర్శి తోట బిక్షపతి, కోశాధికారి పడకంటి వెంకటేశం, ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షులు చీల రాము తదితరులు పాల్గొన్నారు.

## నాదెండ్ల పోలీస్ స్టేషన్ బాధ్యతలు స్వీకరించిన ట్రైనీ ఐపీఎస్ జై నిరంజన్

**సాక్షిత : నాదెండ్ల, పల్నాడు జిల్లా:**



పల్నాడు జిల్లా నాదెండ్ల మండల పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ బాధ్యతలను ట్రైనీ ఐపీఎస్ జై నిరంజన్ శనివారం అధికారికంగా స్వీకరించారు. శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయి పరిపాలన మరియు పోలీసింగ్ వ్యవస్థపై పట్టు సాధించేందుకు ఆయనకు ఈ బాధ్యతలను అప్పగించారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

సాక్షిత : బాలికల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసినా కోవూరు ఎమ్మెల్యే 10వతరగతి విద్యార్థినిలకు ఆల్ ది బెస్ట్ చెప్పారు..నెల్లూరు జిల్లా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోవూరులోని బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వసతులు మరియు మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ఆమె స్వయంగా పరిశీలించారు. విద్యార్థినులు ఆరుబయట కూర్చుని భోజనం చేయడంచూసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి



త్వరలోనే పాఠశాల ఆవరణలో అత్యాధునిక డైనింగ్ హాల్ నిర్మించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థినులు గౌరవప్రదంగా కూర్చుని భోజనం చేసేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. భోజన నాణ్యతను పరిశీలించేందుకు ఎమ్మెల్యే స్వయంగా విద్యార్థినుల మధ్య కూర్చుని వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. వంటకాల రుచి, పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని నిర్వాహకులను హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతుల కల్పనకృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె హామీ యిచ్చారు.అనంతరం 10వ తరగతి విద్యార్థినిలతో పరీక్షలు అంటే భయం వద్దు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయండి మీ తల్లిదండ్రులకు, మీ ఉపాధ్యాయులకు, మంచి పేరు తేండని తెలియజేశారు. వారితో కోవూరు మండల అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, ఇంతా మల్లారెడ్డి, సాయితేజ తేజ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## జనసేన ఆవిర్భావ దినోత్సవం ప్రధాత మండలనేని చరణ్ తేజ శుభాకాంక్షలు

**సాక్షిత చిలకలూరిపేట:**

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చిలకలూరిపేటలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ వేడుకల్లో భాగంగా ప్రముఖ ప్రధాత, జనసేన నాయకులు మండలనేని చరణ్ తేజ పార్టీ శ్రేణులకు మరియు ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశయం బలం, అంకితభావమే పునాదిగా పుట్టిన జనసేన పార్టీ నేడు రాష్ట్ర రాజకీయాల్లో కీలక శక్తిగా ఎదిగిందని కొనియాడారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు జనసేనాని కొణిదల పవన్ కళ్యాణ్ , కూటమి



నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ఆయన పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ చూపిన మార్గంలో నడుస్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని చరణ్ తేజ పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న తమ నాయకుడికి మద్దతుగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

## అమ్మపల్లి శ్రీనివాస్ రెడ్డిపాడేమోసి కడసారి వీడ్కోలు పలికిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి


**సాక్షిత వనపర్తి :**

ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు తపన పడిన అమ్మపల్లి శ్రీనివాసరెడ్డి తమ అభిమాన నాయకుణ్ణికి కడసారి వీడ్కోలు పలకడానికి పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామానికి అశేషంగా తరలివచ్చిన వారితో అమ్మపల్లి గ్రామమంతా జనసంద్రంగా మారింది శ్రీనివాస్ రెడ్డి పార్థీవ



దేహానికి నివాళులు అర్పిస్తూ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కన్నీటిపర్యంతమై తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు ఆయన పార్థీవ దేహానికి నివాళులు అర్పించి పాడె మోసి కడసారి వీడ్కోలు పలికారు. శ్రీనివాస్ రెడ్డి మృతి వ్యక్తిగతంగా తనకు,ప్రజలకు,పార్టీకి తీరని లోటని భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి కలిగించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని ఆకాంక్షించారు. మాజీమంత్రి వెంట మాజీ ఎం.ఎల్.ఏ అల.వెంకటేశ్వర రెడ్డి,గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్ నందిమల్ల అశోక్,జగదీశ్వర్ రెడ్డి, లక్ష్మా రెడ్డి,రఘుపతి రెడ్డి,రాజామహేంద్ర రెడ్డి,వేణు యాదవ్,బాలేశ్వర్ రెడ్డి,కుమార్ యాదవ్,శ్రీనివాస్ గౌడ్,సేనాపతి,పురుషోత్తం రెడ్డి,చిట్యాల.రాము తదితరులు ఉన్నారు.

సాక్షిత
తెలుగు దినపత్రిక

సాక్షిత : కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురి ఆహ్వాన పత్రికలు మరియు వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించిన స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుడులిశ్రీ కూన శ్రీశైలం గౌడ్ నివాసం ( షాపూర్ నగర్) లో వివిధ సమస్యలపై వచ్చిన స్థానిక నియోజకవర్గ ప్రజల నుండి వారి వినతులను స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి కొన్నింటిని తక్షణమే పరిష్కరించారు.మరికొన్నిటిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమృత్ మిత్ర ఎంపికైన శ్రీ సరస్వతి మహిళా పొదుపు సంఘం సభ్యురాలు బూర్గుల అనిత....

**సాక్షిత పెద్దపల్లి గోదావరిఖని:**



రామగుండం స్వశక్తి మహిళ బూర్గుల అనిత ఈ నెల 13న. న్యూ ఢిల్లీ భారత మండపంలో నిర్వహించిన అమృత్ మిత్ర మహోత్సవ్ లో పాల్గొన్నారు. యాభయ్ తొమ్మిదవ డివిజన్ మార్గదర్శి, స్లమ్ సమాఖ్య లో భాగమైన శ్రీ సరస్వతి మహిళా పొదుపు సంఘం సభ్యురాలు బూర్గుల అనిత అమృత్ మిత్ర గా ఎంపికై, గత కొంత కాలంగా దుర్గానగర్ పార్క్ లో పనిచేస్తున్నారు. ఈ కార్యక్తమంలో పాల్గొనడానికి తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ ల నుండి ఐదుగురిని నామినేట్ చేయగా అందులో రామగుండం నగర పాలక సంస్థ నుండి అనిత కు అవకాశం లభించింది.

## ప్రజల గుండె చప్పుడు నుంచి పుట్టిన పార్టీయే జనసేన



సాక్షిత : ప్రజల కోసం ఎప్పుడూ అండగానే ఉంటుంది జనసేనజనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో కోవూరు నియోజకవర్గ ఇన్చార్జ్ చప్పిడి శ్రీనివాసులు రెడ్డి.. నెల్లూరు జిల్లా ప్రజల సంక్షేమం శ్రేయస్సు దృష్టిలో పెట్టుకుని స్థాపించిన పార్టీ జనసేన పార్టీ అని కోవూరు నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ చప్పిడి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. బుచ్చి జొన్నవాడ సెంటర్లో జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని జెండాను ఆవిష్కరించి అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమక్షంలో కేకును కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన లగ్జరీ లైఫ్ ను దాటి బయటకు వచ్చి ప్రజల కష్టాలను తీర్చేందుకు ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి కోసం జనసేన పార్టీ స్థాపించారని అన్నారు. ప్రజలకు అండగా ప్రశ్నించే గొంతుగాజనసేన పార్టీ ఉంటుందని, జన సైనికులు జనసేన సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తారన్నారు. మరో 100 ఏళ్లు జనసేన పార్టీ ఇలానే ప్రజల పక్షాన ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన మండలాధ్యక్షుడు మాధవ్, షేక్. మున్వర్ భాష, జనసైనికులు పాల్గొన్నారు.

## తిరుపతిలో ఐన్ స్టీన్ జయంతి

**సాక్షిత ప్రతినిధి - తిరుపతి:**




ఐన్ స్టీన్ జయంతి సందర్భంగా జనవిజ్ఞాన వేదిక తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి రఫీ , కిరణ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్స్ అధిపతి జయరాం రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి రఫీ మాట్లాడుతూ భౌతిక శాస్త్రంలోని పెను మార్పుకు సిద్ధమైన విప్లవాత్మకమైన రిలేటివిటీ లాంటి సిద్ధాంతాలు ప్రతిపాదించడం అద్భుతమైన విషయమని , జాత్యాంహంకారాన్ని నిరసించారు" అన్నారు. అదేవిధంగా ఉపాధ్యక్షుడు ఓ.వెంకటరమణ మాట్లాడుతూ "మానవతావాది విశ్వమానవ విజ్ఞాన శిఖరం, విశ్వశాంతి కాముకుడు ఆధునిక భౌతికశాస్త్రం లో కీలకమైన పత్రాలు 1 థియరీ ఆఫ్ రిలేటివిటీ రెండు ఫోటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్ , ఈఎం సి స్క్వేర్, క్వాంటం థియరీ ఆఫ్ రేడియేషన్ సమర్పించడంతో పాటు అణుబాంబు ప్రయోగాలను, యద్దాలను తీవ్రంగా ఖండించారు. శాంతిని, సమతను కాంక్షించారు. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ ఆక్రమణ చేస్తున్న నేపథ్యంలో ఐన్ స్టీన్ శాంతి వచనాలను ఆలకించా లని" తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవం అధ్యక్షులు నడ్డి నారాయణ, ముని లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గృహప్రవేశ మహోత్సవం పాల్గొన్న "తుడ" ఛైర్మన్ డాలర్స్ దివాకర్

**సాక్షిత ప్రతినిధి - శ్రీకాళహస్తి / తిరుపతి:**



శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి నూతనంగా నిర్మించుకున్న గృహ ప్రవేశ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని "తుడ" ఛైర్మన్ అండ్ టీడీపీ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి ప్రత్యేకంగా హాజరై బొజ్జల కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి ముఖ్య నాయకులు, బొజ్జల కుటుంబ శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. విచ్చేసిన అతిథులందరికీ సుధీర్ రెడ్డి ఆత్మీయ ఆతిథ్యం ఇచ్చారు.

# కామ్రేడ్ యు రాములన్న మరణం కార్మిక ఉద్యమాలకు తీరని లోటు

**రాములన్న స్ఫూర్తితో బలమైన కార్మిక ఉద్యమాలను నిర్మిద్దాం**
**తోకల రమేష్, ఈసంపల్లి రాజేందర్**
**టియుసిఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు**

**సాక్షిత పెద్దపల్లి గోదావరిఖని:**




సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ ఆధ్వర్యంలో అమరుడు, కార్మిక ఉద్యమ నేత కామ్రేడ్ యు. రాములు 22వ. వర్ధంతి సభ జరిగింది. కామ్రేడ్ యు.రాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా, కరీంనగర్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, టియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తోకల రమేష్, ఈసంపల్లి రాజేందర్ మాట్లాడుతూ.. కామ్రేడ్ యు.రాములన్న మరణం కార్మిక ఉద్యమాలకు తీరని లోటు. సంఘటిత, అసంఘటిత రంగ కార్మిక వర్గం కోసం తన ఊపిరి ఉన్నంతకాలం పనిచేసిన విప్లవకారుడు కామ్రేడ్ యు.రాములన్న. నేడు మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను అమరుల స్ఫూర్తితో ప్రతిఘటించాల్సిన అవసరం ఉన్నది. నూతన లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా బలమైన కార్మిక ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం ఉన్నది. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కార్మిక ఉద్యమాలను విస్తృతం చేయాల్సిన అవసరం ఉన్నది సింగరేణి పరిరక్షణ కోసం, ఎన్ టి పి సి, ఆర్ ఎఫ్ సి ఎల్ కార్మిక వర్గం హక్కుల కోసం అమరుల ఆశయాల సాధనలో ముందుకు సాగుదాం అని రాములన్న ఆశయాలను భుజాన వేసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ సభలో సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, జిల్లా నాయకులు గుమ్మడి వెంకన్న, మార్త రాములు, తిగుట్ల రాములు, ఇనుగాల రాజేశ్వర్, తుళ్ల శంకర్, చిలుక శంకర్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా "వజ్రపహార్" తనిఖీలు

**శభాష్ అనిపిస్తున్న తిరుపతి పోలీసు శాఖ... ఎస్పీ**

**సాక్షిత ప్రతినిధి - తిరుపతి:**



"వజ్రపహార్ ఆపరేషన్"లో భాగంగా తిరుపతి జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందుకోసం తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు జిల్లా పోలీసు అధికారులు తీసుకుంటున్న చర్యలకు ప్రజలంతా "శభాష్ తిరుపతి పోలీస్ శాఖ" అని ప్రశంసలు కురిపిస్తున్నారు. అందులో భాగంగానే "వజ్రపహార్" ఆపరేషన్ సందర్భంగా శనివారం జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృత తనిఖీలు, కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు, నాకాబందీతో పాటు విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో అనుమానితులు, రౌడీషీటర్లు, గంజాయి రవాణా, సైబర్ నేరాలు, ట్రాఫిక్ ఉల్లంఘనలపై ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టారు. గాజులమండ్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని పద్మనగర్ ప్రాంతంలో రేనిగుంట సబ్ డివిజన్ ఎస్‌డిపిఓ నాయకత్వంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులతో పోలీసులు సమావేశమై గంజాయి వ్యతిరేక ప్రచారం, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు, శక్తి యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. సూల్లూరుపేట సిఐ ఆధ్వర్యంలో తడ, డి.వి. సత్రం, ఓజిలి, సూల్లూరుపేట పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, సిబ్బంది మన్నారపోలూరు గ్రామంలో కాసో నిర్వహించారు. ఈ తనిఖీలలో సరైన పత్రాలు లేని 10 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా సూల్లూరుపేట రైల్వే స్టేషన్, బస్ స్టాండ్ సమీపంలోని దుకాణాలను సంబంధిత అనుమానాస్పద కార్యకలాపాల కోసం తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో ఒక దొంగిలించిన మోటార్ సైకిల్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. అలాగే నాయుడుపేట – శ్రీకాళహస్తి రోడ్డుపై పోలీసులు విజిబుల్ పోలీసింగ్, ట్రాఫిక్ క్లియరెన్స్ విధులు నిర్వహించి వాహనదారులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు.

**తిరుమలలోనూ తనిఖీలు:**

తిరుమల సబ్ డివిజన్ పరిధిలోని పాపవినాశనం ప్రాంతంలో నాకాబందీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పోలీస్ డిపార్ట్‌మెంట్‌తో పాటు టీటీడీ విజిలెన్స్, ఫారెస్ట్, ఫైర్, బీడీ టీం, హెల్త్ డిపార్ట్‌మెంట్లకు చెందిన సుమారు 60 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఇక తిరుపతి ఆటోనగర్ ప్రాంతంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి మొత్తం 32 ఇళ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గంజాయి రవాణాదారులు, రౌడీషీటర్లు, అనుమానితులు, శాంతిభద్రతలకు భంగం కలిగించే వ్యక్తులపై ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. శ్రీకాళహస్తి సబ్‌డివిజన్ పోలీసులు తొట్టంబేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని శివనాథపాలెం గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి ఎస్‌డిపిఓ నాయకత్వంలో సబ్‌డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి తనిఖీలు నిర్వహించి ప్రజలతో మాట్లాడి గంజాయి వాడకంతో కలిగే దుష్ప్రభావాలు గురించి అవగాహన కల్పించారు. అలాగే గంజాయి వినియోగాన్ని నిరోధించేందుకు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి యువతను మరియు గ్రామ ప్రజలను గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ తనిఖీలలో సరైన పత్రాలు లేని 52 ద్విచక్ర వాహనాలు మరియు 4 ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో శాంతిభద్రతలను కాపాడేందుకు ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు. అలాగే ప్రజలు ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# నగర సంకీర్తనతో ఆధ్యాత్మిక పరిమళాలు

**సాక్షిత ప్రతినిధి - తిరుపతి:**

ప్రపంచస్థాయి పవిత్ర పుణ్య క్షేత్రమైన తిరుపతి నగరం ప్రతి ఉదయం భక్తి తరంగాలతో మేల్కొంటోంది. శ్రీ వేంకటేశ్వర స్వామివారి అనుగ్రహం నగరమంతా విరజిల్లాలనే సంకల్పంతో స్థానిక భజన మండలి సభ్యులు ఘనంగా నగర సంకీర్తనను నిర్వహిస్తున్నారు. శ్రీవారికి ప్రీతిపాత్రమైన శనివారం రోజు వందలాది మంది భక్తులు పాల్గొంటూ తిరుపతి వీధులను గోవింద నామస్మరణతో మారుమోగిస్తున్నారు.అందులో భాగంగానే ఈ శనివారం కూడా తెల్లవారు జామున 5 గంటలకే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించి, నుదుటిపై గోవింద నామాలతో గోవిందరాజ స్వామి గుడి వద్దకు చేరుకుంటారు. అక్కడ నుంచి మేళతాళాలు, మంగళ వాయిద్యాల మధ్య నగర సంకీర్తన ప్రారంభమవుతుంది. "గోవింద... గోవింద..." అనే నామస్మరణతో మారుమోగే వీధులు తిరుపతి నగరాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపుతున్నాయి. చిన్నారుల నుంచి పెద్దల వరకు భక్తులు ఉత్సాహంగా పాల్గొంటూ భక్తి పరవశంలో మునిగిపోతున్నారు. ఈ నగర సంకీర్తన ద్వారా ప్రతి ఇంటిలోనూ భక్తి భావాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో మండలి సభ్యులు సేవాభావంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సంకీర్తన ముగిసిన అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేసి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ముగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నగర సంకీర్తన మండలి సభ్యులు నాగేశ్వర్ రెడ్డి, గుండాల గోపీనాథ్, కోటి మునికృష్ణ, మునెప్ప గారి మునినాథరెడ్డి , నాగరాజు, వాసుదేవ రెడ్డి, పద్మనాభం, నరసింహారెడ్డి, ధనంజయ రెడ్డి, లోక ప్రభాకర్ నాయుడు, మిట్టపల్లి బ్రహ్మానందం, మురళి, తొండమునాటి సుబ్రహ్మణ్యం, మధు, కన్నప్ప గారి కేశవులు, పొన్నాల జేజిరెడ్డి, పద్మావతి, ఉష, సిద్ధమ్మ, అరుణ, జయమ్మ, పార్వతి, మునేంద్ర, కల్పన, విగ్రహాల కళ్యాణి, సిద్ధమ్మ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తి, ఐక్యత, సేవా భావాల సమ్మేళనంగా కొనసాగుతున్న ఈ నగర సంకీర్తన తిరుపతి నగర ఆధ్యాత్మిక మహిమను మరింతగా చాటుతోంది.



# భక్తుల మెరుగైన సేవలకు క్రీడలు దోహదం

### టీటీడీ వార్షిక క్రీడా విజేతలకు బహుమతుల ప్రదానం

**సాక్షిత ప్రతినిధి - తిరుపతి:**

నేటి ఆధునిక, యాంత్రిక జీవన విధానంలో శారీరక, మానసిక అభివృద్ధికి తోడుగా భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించడానికి క్రీడలు ఎంతో అవసరమని టిటిడి సంక్షేమ విభాగం డిప్యూటీ ఈవో ఆనందరాజు తెలిపారు. టిటిడి ఉద్యోగుల వార్షిక క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమం తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టిటిడి ఉద్యోగులు తీవ్ర ఒత్తిడిలో విధులు నిర్వహిస్తున్నారని, ఆ ఒత్తిడిని తగ్గించుకోవడానికి, శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. క్రీడల ద్వారా మనలోని కొత్త ప్రతిభా కోణాలు వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు. ప్రతి రోజూ క్రీడలు, వ్యాయామం చేయడం అలవాటు చేసుకోవాలని, ఉద్యోగుల్లో క్రీడాస్ఫూర్తి పెరిగితే వారు ఆరోగ్యంగా ఉండటంతో పాటు విధులను మరింత సమర్థంగా నిర్వర్తించగలరని సూచించారు. టీటీడీ సిపిఆర్ఓ డాక్టర్ రవి మాట్లాడుతూ, క్రీడల్లో పాల్గొనడం ద్వారా పోటీతత్వం పెరిగి మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. క్రీడల వల్ల మానసిక ఉత్తేజం పెరిగి సంస్థలో మరింత ఉత్సాహంగా పనిచేయడానికి ప్రేరణ లభిస్తుందని చెప్పారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండేందుకు క్రీడలు, సంగీతం ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి ఏడాది నిర్వహించే టిటిడి వార్షిక క్రీడల్లో 80 సంవత్సరాల పైబడిన విశ్రాంత ఉద్యోగులు సైతం ఉత్సాహంగా పాల్గొని ఉద్యోగులకు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం టిటిడి ఉద్యోగుల పిల్లల కోసం సాంస్కృతిక పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. వివిధ క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి సంక్షేమాధికారి ఆనందరాజు, డిప్యూటీ ఈవో గోవిందరాజన్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.




**విజేతల వివరాలివే...**

ఈ పోటీల్లో ఉద్యోగుల్లో మొత్తం 616 మంది ప్రథమ, 533 మంది ద్వితీయ, 106 మంది తృతీయ బహుమతులు అందుకున్నారు. వివిధ విభాగాలకు చెందిన మొత్తం 2,400 మంది ఉద్యోగులు మరియు విశ్రాంత ఉద్యోగులు క్రీడాపోటీలలో పాల్గొన్నారు. వీరిలో 1,600 మంది పురుషులు, 800 మంది మహిళా ఉద్యోగులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి సిఏఓ వెంకటరమణ, చీఫ్ ఆడిట్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, డిఈ చంద్రశేఖర్, ఐటి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వెంకటేశ్వర్లు నాయుడు, టీటీడీ ఎస్.డబ్ల్యూ.యూ.ఎఫ్ కార్యదర్శి గోల్కొండ వెంకటేశం, ఎస్సీ - ఎస్టీ అసోసియేషన్ ఫౌండర్ కె. ఆంజనేయులు, ఎంప్లాయిస్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ గంపల వెంకట రమణా రెడ్డి, చీర్ల కిరణ్, మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షురాలు కట్టమంచి ఇందిర, సామిరెడ్డి కల్పన, తదితరులు, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తుకు డ్రగ్స్,గంజాయి మహమ్మారితో ముప్పు

### పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి....

**సాక్షిత పెద్దపల్లి :**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని మంథని పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మంథని కేంద్రంలోని శివ కిరణ్ గార్డెన్‌లో “ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక” కార్యక్రమం నిర్వహించారు. గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ పర్యవేక్షణలో, మంథని సీఐ బి. రాజు, ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో ప్రజలు, యువత, విద్యార్థులను సమీకరించి పిల్లల భద్రత,డ్రగ్స్ నియంత్రణ, సైబర్ నేరాలు మరియు “అరైవ్ అలైవ్” కార్యక్రమం భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి,ఎస్.పీ. నాయక్ బంజారా (ప్రవచనకర్త) హాజరయ్యారు.ఈ సందర్భంగా డీసీపీ బి. రామ్ రెడ్డి మాట్లాడుతూ,డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నదని తెలిపారు.ఒక్కసారి డ్రగ్స్‌కు బానిస అయితే ఆరోగ్యం, చదువు, కుటుంబ జీవితం తీవ్రంగా దెబ్బతింటాయని చెప్పారు. డ్రగ్స్ సమస్య కేవలం వ్యక్తిగత సమస్య మాత్రమే కాకుండా సమాజానికి కూడా ప్రమాదకరమని పేర్కొన్నారు. ఎవరైనా డ్రగ్స్ విక్రయం లేదా వినియోగం చేస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని డీసీపీ తెలిపారు. అనుమానాస్పద ఫోన్



కాల్స్, మెసేజ్‌లు, లింకులు, ఓటీపీలు ఎవరితోనూ పంచుకోకూడదని హెచ్చరించారు.“అరైవ్ అలైవ్” కార్యక్రమం భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని డీసీపీ సూచించారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం, మితిమీరిన వేగంతో వాహనం నడపకపోవడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకపోవడం వంటి నియమాలు పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,మంథని సీఐ బి.రాజు,మంథని ఎస్ఐ రమేష్, ఎస్ఐ సాగర్, మంథని మున్సిపల్ చైర్మన్ బొడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ స్టేషన్లలో స్వచ్ఛత కార్యక్రమం

**సాక్షిత పెద్దపల్లి//గోదావరిఖని:**

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన “ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక” కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లకు చెందిన పోలీస్ స్టేషన్లలో స్వచ్ఛత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది సమిష్టిగా పాల్గొని స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది స్వయంగా శ్రమదానం చేస్తూ స్టేషన్ లోపల, వెలుపల ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారు. అలాగే స్టేషన్ ఆవరణలో అస్తవ్యస్తంగా పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలను తొలగించి ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. స్టేషన్‌లోని రికార్డులను కూడా క్రమపద్ధతిలో సర్దుతూ దుమ్ము, ధూళి లేకుండా శుభ్రపరిచారు.విధి నిర్వహణలో నిరంతరం బిజీగా ఉండే పోలీస్ సిబ్బంది సామాజిక బాధ్యతగా భావించి, ఈ స్వచ్ఛత కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు, ప్రజలకు ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన వాతావరణాన్ని




కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సమస్యలతో స్టేషన్‌కు వచ్చే ప్రజలు పరిశుభ్రమైన వాతావరణాన్ని చూసి మానసిక ప్రశాంతత పొందేలా ఉండాలని, అందుకే ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వచ్ఛత దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. పరిశుభ్రమైన వాతావరణం పని ఒత్తిడిని తగ్గించడమే కాకుండా ప్రజల్లో పోలీసుల పట్ల సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

### గ్యాస్ బండ ధర పెంచడాన్ని నిరసిస్తూ,ఖాళీ సిలిండర్, కట్టెల పొయ్యిపై వంట చేసి వినూత్న నిరసన తెలిపిన సిపిఐ




సాక్షిత వనపర్తి : దేశంలో గ్యాస్ బండ ధర పెంచటాన్ని నిరసిస్తూ వనపర్తి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద సిపిఐ వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఖాళీ సిలిండర్ కు దండ వేసి, కట్టెల పొయ్యి పై వంట చేసి వినూత్న నిరసన తెలిపారు. మోడీ పాలనకు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అమెరికా ఇజ్రాయిల్-ఇరాన్ మధ్య యుద్ధం పేరుతో వంటగ్యాస్ సిలిండర్ ధరను రూ. 60, వాణిజ్య సిలిండర్ ధరను రూ. 115 కు పెంచటం బిజెపి నరేంద్ర మోడీ పాలనా వైఫల్యానికి నిదర్శనమని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కళావతమ్మ, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ పట్టణ కన్వీనర్ జయమ్మ విమర్శించారు. ట్రంపు తనకు దోస్తునని గొప్పలు చెబుతున్న నరేంద్ర మోడీ ఎందుకు యుద్ధాన్ని నివారించడం లేదని, గ్యాస్ ధరలను ఎందుకు సామాన్యులు మోయలేనంతగా పెంచుతున్నారని విమర్శించారు. గ్యాస్ దొరికే పరిస్థితి లేక హోటల్లు గ్యాస్ తో చేస్తే ఉత్పత్తులన్నీ ఆగిపోయి దేశం అస్తవ్యస్తంగా మారిందన్నారు. దేశంలో ఎక్కడ గ్యాస్ దొరకకపోయినా కొరతలేదని బుకాయిస్తున్న అబద్ధాల నరేంద్ర మోడీకి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు.యుద్ధం నేపథ్యంలో గ్యాస్ను తగినంత నిలువ చేసుకోలేని అసమర్ధుడైన మోడీ గద్దె దిగాలని డిమాండ్ చేశారు. ‘పెరిగే ధరలకు హద్దే లేదు… ఏలేవానికి బుద్దే లేదు’ ‘పెరిగిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి’ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ధరల పెరుగుదలపై రికార్డు చేసి వినిపించిన పాటలు ప్రజలను ఆకర్షించాయి. ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ జిల్లా గౌరవ అధ్యక్షురాలు, మాజీ కార్యదర్శి కళావతమ్మ, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ కన్వీనర్ జయమ్మ తదితరులు మాట్లాడగా, తెల్ల రాళ్లపల్లి మాజీ ఉప సర్పంచ్ కాకం బాలస్వామి, చిన్న కురుమన్న, ఎర్రకురుమన్న, పృథ్వీ నాదం, రమణ, వంశీ, వెంకటమ్మ, జ్యోతి, సుప్రియ, ఖాసీం బీ, ఖాజా, అలివేల, మైనూస్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.9 కోట్లతో త్వరలో అభివృద్ధి పనుల ప్రారంభం : ప్రత్తిపాటి

**సాక్షిత :**



గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం నుంచి రూ. 18 కోట్ల పనులకు పాలనా అనుమతులు.వర్షాకాలం నాటికి పట్టణవ్యాప్తంగా సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణం పూర్తికావాలి. 8వ వార్డులో రూ. 16.20లక్షలతో నిర్మించిన సీసీరోడ్డు, డ్రైన్లను ప్రారంభించిన ప్రత్తిపాటి.త్వరలోనే రూ. 9కోట్లతో పలు అభివృద్ధి పనులు ప్రారంభించనున్నామని, నియోజవకర్గంలోని గ్రామాల్లో తాగునీటి కోసం ప్రభుత్వం రూ. 18కోట్లతో పాలనా అనుమతులు మంజూరు చేసిందని, పనిచేసే ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉంటే అభివృద్ధి, సంక్షేమం ఎలా జరుగుతాయో కూటమిప్రభుత్వ పనితీరే పెద్ద ఉదాహరణ అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. పట్టణంలోని 8 వ వార్డులో రూ. 16.20 లక్షలతో నిర్మించిన సీసీరోడ్డు, డ్రైన్లను కూటమి నాయకులతో కలిసి శుక్రవారం ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణంలో ఎక్కడా రోడ్లు, డ్రైన్ల సమస్య ఉత్పన్నం కాకూడదని, ప్రజలకు అసౌకర్యం లేకుండా మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వీధిలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజ్ ల నిర్మాణం చేపట్టాలని ప్రత్తిపాటి సూచించారు. వర్షాకాలం నాటికి పట్టణంలోని సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులన్నీ పూర్తయ్యేలా మున్సిపల్ యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని, తాగునీటి సమస్య పరిష్కారానికి ఇప్పటినుంచే ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు జయరాం రెడ్డి, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, అమరా రమాదేవి, కొత్త కోటేశ్వరరావు, ముల్లా కరీముల్లా, మురకొండ మల్లిబాబు, మున్సిపల్ కౌన్సిలర్లు బేరింగ్ మౌలాలి, కొత్త కుమారి, కునాల ప్రమీల, లక్ష్మీ తిరుమల, జంగా సుజాత, కంచర్ల కరుణ, వార్డు నాయకులు గంగాధర్, సుబ్బారావు, ఆలపాటి వెంకట్రావు, గోరంట్ల శ్రీను, హరిబాబు రెడ్డి, కూటమి నాయకులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్, సతీమణి మనాలి ఠాగూర్‌ల పెళ్లిరోజు పురస్కరించుకొని కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు...

**సాక్షిత పెద్దపల్లి//గోదావరిఖని:**

స్థానిక రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్, మనాలి ఠాగూర్ పెళ్లిరోజు పురస్కరించుకొని,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కోదండ రామాలయంలో అర్చన, ప్రత్యేక పూజలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం అతిథులు డిప్యూటీ మేయర్ పాత పెల్లి ఎల్లయ్య, టి పి సి సి సెక్రెటరీ కాల్వ లింగస్వామి మాట్లాడుతూ.. రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడానికి తమ వంతుగా శ్రీరామ చంద్రునికి సీతమ్మకు లాగా, ఎల్లప్పుడూ తన వెంట ఉండి బడుగు బలహీన వర్గాలను ఆదుకొని ప్రతి వారిని ప్రేమతో హక్కును చేర్చుకునే ఈ దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఆ భగవంతుని కోరుకుంటూ. ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న వారి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా నడపాలని ఆ భగవంతుని వేడుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం.రవికుమార్, గట్ల. రమేష్, ముస్తఫా, నెలకంటి.రాము, దులికట్ల.సతీష్, మానస, శరత్, కొమ్ము. వేణు, దొంత శ్రీనివాస్, ఫజల్, నాయిని. ఓదెలు యాదవ్, కొప్పుల.శంకర్ సుతారి. లక్ష్మణ్ బాబు, బాలరాజు, కుమార్, సింహాచలం, రేణిగుంట్ల. తిరుపతి, స్వప్న, గజబింకర్ బాబు, బైరి. రాజకుమార్, నాంపల్లి. కంకణాల. రాజు, అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సాక్షిత
తెలుగు దినపత్రిక

## భక్తిశ్రద్ధలతో,సోదరా భావంతో ముస్లిం సోదరులు రంజాన్ పండుగను జరుపుకోవాలని కోరిన రాష్ట ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి

**సాక్షిత వనపర్తి :**



పవిత్ర రంజాన్ మాసం పరస్పర ప్రేమ, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని, ముస్లింలందరూ రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్ లో రంజాన్ మాసం ను పురస్కరించుకొని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డితో పాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఇఫ్తార్‌లో పాల్గొని రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపి, పలువురికి రంజాన్ తోఫా అందజేశారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఐక్యత పెంపొందించే పండుగగా రంజాన్ ప్రత్యేక స్థానం కలిగి ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందేలా కృషి కొనసాగుతోందని తెలిపారు.వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ ఉపవాసం ద్వారా ఆత్మ నియంత్రణతో పాటు పేదల పట్ల సానుభూతి పెంపొందుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవం, సహకారంతో సమాజ అభివృద్ధికి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రంజాన్ పండుగ శాంతి, సౌభ్రాతృత్వం మరియు ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. మైనారిటీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్పర్సన్ మాధవి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ముస్లిం మత పెద్దలు ఆఫ్జాలుద్దీన్, రహీం, ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లులపై నకిలీ సందేశాలను నమ్మొద్దు

**ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి**

**సాక్షిత ప్రతినిధి - తిరుపతి:**



విద్యుత్ బిల్లుల పేరుతో వినియోగదారులకు పంపబడుతున్న నకిలీ సందేశాలను నమ్మవద్దని ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి శనివారం ఒక ప్రకటనలో కోరారు. మీ విద్యుత్ బిల్లు బకాయి ఉందని, వెంటనే చెల్లించకపోతే విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామని హెచ్చరిస్తూ, మరిన్ని వివరాల కోసం ఒక ఫోన్ నంబరును సంప్రదించాలంటూ కొందరు వినియోగదారులకు సందేశాలు అందుతున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. అయితే ఇటువంటి అసత్య, నకిలీ సందేశాలను నమ్మి మోసపోవద్దని వినియోగదారులకు సూచించారు. విద్యుత్ బిల్లులు, సేవలకు సంబంధించిన సమాచారాన్ని ఏపీఎస్పీడీసీఎల్ అధికారిక మార్గాల ద్వారా తెలియజేస్తామని పేర్కొన్నారు. సందేహాస్పదమైన సందేశాలు వచ్చినట్లయితే వెంటనే స్థానిక విద్యుత్ కార్యాలయంలోని అధికారులనుగానీ లేదా సిబ్బందినిగానీ సంప్రదించాలని సూచించారు. వినియోగదారులు విద్యుత్ సమస్యలపై టోల్ ఫ్రీ నంబరు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం, చాట్ బోట్ నంబరు: 91333 31912తో వాట్సాప్ చాట్ ద్వారా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటిని త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

## ప్రతి గడపకు వస్తా.. ప్రతి సమస్య తెలుసుకుంటా.

**సాక్షిత :**



ప్రజలకు అండగా ఉంటా. స్థానిక నాయకులు ప్రజల సమస్యలు తెలుసుకోవాలి.. కోవూరు ఎమ్మెల్యే రెడ్డి ప్రశాంతి రెడ్డి.. నెల్లూరు జిల్లా కోవూరు పట్టణంలో 20 వార్డులు సందర్శిస్తానని ప్రతి గడపకు వస్తానని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. శనివారం కోవూరు పట్టణంలోని 1,2 వార్డులలో వారుకూటమి నాయకులతో అధికారులతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా ఆరా తీశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. ఈ వార్డులలో డ్రైనేజీ సమస్య ఉన్నట్లు ప్రజలు తమ దృష్టికి తెచ్చారని త్వరలో డ్రైనేజీలో నిర్మిస్తామన్నారు. జల జీవన్ మిషన్ ద్వారా రూ. 1.48 కోట్లతో వాటర్ ట్యాంక్ నిర్మించామని కాలనీలో ఈ పనుల ద్వారా కొన్నిచోట్ల పైప్లైన్లు తవ్వి వదిలేసారని కాంట్రాక్టర్ తో మాట్లాడి అవి త్వరగా పూర్తి చేస్తామన్నారు. స్థానిక నాయకులు ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలన్నారు. పరిష్కారం కాని సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు అదేవిధంగా అధికారులు ప్రజల నుంచి ఏ ఒక్క రూపాయి డబ్బులు ఆశించకుండా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలోకోవూరు మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, రెడ్డి,ఇంతా మల్లారెడ్డి,ఎంపీపీ తుమ్మల పార్వతి,సర్పంచ్ ఏకశిరి విజయ, తాడిపర్తి వార్డ్ మెంబర్ పాలూరు వెంకటేశ్వర్లు, బీద భాస్కరరావు, విజయ్ కుమార్ రెడ్డి,సాయి తేజ రెడ్డి, బెల్లంకొండ విజయ్, బత్తుల రమేష్, బాల రవి, గాదిరాజ అశోక్, అంజన్ రావు,బద్దిపూడి శ్రీనివాసులు, షేక్. సుభాన్, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ చప్పిడి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి అధ్యక్షులు పోలిశెట్టి సుబ్బారావు, రైతులు, అధికారులు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి అనేది ఒక ఊరట

**పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానలో పేదలకు మెరుగైన వైద్యసేవలు..**

**ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలి..**

**పెద్దపల్లి శాసనసభ్యులు. చింతకుంట విజయరమణ రావు ...**

**సాక్షిత పెద్దపల్లి// పెద్దపల్లి జిల్లా**



కేంద్రంలోని ఆర్.కే గార్డెన్స్ లో శనివారం పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించిన వివిధ గ్రామాలకు చెందిన 238 మంది సీ.ఎం.ఆర్.ఎఫ్ లబ్దిదారులకు, 75,88,000/- లక్షల రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణి చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..పేద ప్రజల వైద్య ఖర్చులకు సీఎం రిలీఫ్ ఫండ్ అనేది ఊరట కలుగుతుందని అన్నారు. పేదలు కడుపునిండా భోజనం చెయ్యాలనే సదుద్దేశంతో స్వర్గీయ ఎన్టీఆర్ 2 రూపాయలకే రేషన్ బియ్యం పంపిణీ పథకం ప్రవేశపెడితే, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధనికులతో సమానంగా పేదలు సన్న బియ్యంతో భోజనం చెయ్యాలనే లక్ష్యంతో సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పెద్దపల్లి నియోజకవర్గానికి దాదాపు 1000 కోట్ల రూపాయల పైచిలుకు అభివృద్ధి పనులు మంజూరు చేయడం మన అదృష్టమని, ప్రజల దీవెనలతో గెలిచిన తాను ప్రతిక్షణం ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తున్నానని, నియోజకవర్గంలో ఎక్కడ అవినీతి లేకుండా పాలన సాగిస్తున్నారని, అదేవిధంగా జిల్లా కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి నూతన భవన నిర్మాణం శరవేగంగా సాగుతోందని అన్నారు. పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రంలోనే సేవల విషయంలో మొదటి స్థానంలో ఉందని, ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కంటికి సంబంధించిన వైద్య సేవలు చేయడం జరుగుతుంది. నవజాతి శిశు కేంద్రం ద్వారా పుట్టిన పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుంది. భవిష్యత్తులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందిస్తున్నామని అన్నారు. అధికారం చేపట్టిన రెండు సంవత్సరాల కాలంలో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచారని, అడిగినవారికి కాదనకుండా రేషన్ కార్డులను అందించారని, రైతులకు రుణమాఫీతో పాటు సన్న వడ్లకు బోనస్ అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనిని, దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజలందరికీ సన్నబియ్యాన్ని అందించి అండగా నిలుస్తున్నారని సూచించారు.రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గం కోట్లాది రూపాయలతో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని నియోజకవర్గంలో బస్సు డిపోను ఏర్పాటు జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు నుగ్గిళ్ల మల్లయ్య, బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ చైర్మన్లు, పలు గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## జీవన్ముక్తే మెట్లోత్సవం అంతరార్థం

**మెట్లోత్సవంలో పాల్గొన్న సింగపూర్ కళాకారులు**

**ఉత్సవ ప్రారంభంలో డా. మేడసాని మోహన్**

**సాక్షిత ప్రతినిధి - తిరుపతి:**



ధర్మమార్గంలో నడుస్తూ జీవితంలో ఒక్కో మెట్టు ఎక్కుతూ భగవంతుడిని చేరుకోవడమే మెట్లోత్సవం అంతరార్థమని టిటిడి అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి డా. మేడసాని మోహన్ తెలిపారు. శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల వారి 523వ వర్ధంతిని పురస్కరించుకుని టిటిడి అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఉదయం అలిపిరి పాదాల మండపం వద్ద మెట్లోత్సవం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పూర్వం నుంచి ఎందరో మహనీయులు మెట్ల మార్గంలో తిరుమలకు నడిచి వెళ్లి స్వామివారి కృపకు పాత్రులయ్యారని చెప్పారు. ఇటువంటి పవిత్రమైన మెట్లోత్సవంలో పాల్గొనడం ఎంతో పుణ్యఫలాన్ని ఇస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుండి వచ్చిన దాదాపు వెయ్యికి పైగా భజన మండళ్ల సభ్యులు, ప్రముఖ సంగీత కళాకారులు భజనలు చేస్తూ సప్తగిరులను అధిరోహించి స్వామివారిని దర్శించుకుంటారని చెప్పారు. మార్చి 15న ఆదివారం సాయంత్రం తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనంలో సప్తగిరి సంకీర్తనల గోష్టిగానం నిర్వహించనున్నట్లు తెలిపారు.

**మెట్లోత్సవంలో సింగపూర్ కళాకారులు :**

శ్రీ అన్నమాచార్యుల వారి వర్ధంతి ఉత్సవాలలో పాల్గొనేందుకు సింగపూర్ నుండి 20 మంది కళాకారులు స్వచ్ఛందంగా విచ్చేశారు. సింగపూర్‌కు చెందిన డా. కె. భాగ్యమూర్తి ఆధ్వర్యంలో "అష్టలక్ష్మి విద్యార్థుల బృందం" ఉదయం మెట్లోత్సవంలో పాల్గొంది.ముందుగా అలిపిరి పాదాల మండపం వద్ద అన్నమాచార్య వంశీయులు మెట్లపూజ నిర్వహించారు. అనంతరం అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు సప్తగిరి సంకీర్తనల గోష్టిగానం చేశారు. ఇందులో "బ్రహ్మ కడిగిన పాదము", "భావములోన బాహ్యమునందును", "ఎంతమాత్రమున ఎవ్వరు దలచిన అంతమాత్రమే నీవు", "పొడగంటిమయ్య నిన్ను పురుషోత్తమా", "కొండలలో నెలకొన్న కోనేటిరాయుడు వాడు" వంటి కీర్తనలు ఆలపించారు. భక్తులు పరవశించి గోష్టిగానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు లత, అన్నమాచార్య వంశీయులు శ్రీ తాళ్లపాక హరినారాయణాచార్యులు, ఇతర అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు పాల్గొన్నారు.

## నమ్మకం లేకపోతే ఏ బంధం నిలవదు..!

వివాహ జీవితం సుఖంగా సాగాలంటే ప్రేమ, గౌరవం, నమ్మకం, క్షమ, సానుభూతి వంటి విలువలతో నిండిన అనుబంధం కావాలి. ఇందుకు సద్గురు ఇచ్చిన మార్గదర్శకాలు ఎంతో ఉపయోగపడతాయి. ఈ విలువలు జీవిత భాగస్వాముల మధ్య బంధాన్ని బలపరచడమే కాకుండా.. జీవితాన్ని సంతోషంగా జీవించడానికి ఉపయోగపడతాయి. వివాహం అనేది కేవలం ఒక సంప్రదాయ సంబంధం కాదు. సద్గురు ఏం చెబుతున్నారో తెలుసా..? వివాహం అనేది మన జీవితంలో మనకు తోడుగా ఉండే వ్యక్తిని ఎంచుకోవడమే. శారీరక, భావోద్వేగ, మానసిక, ఆర్థిక, సామాజిక అవసరాలను పూరించగల వ్యక్తి జీవిత భాగస్వామిగా ఉండాలి. ఈ బంధం నిశ్చలంగా నిలవాలంటే దానికి శ్రద్ధ అవసరం. ఏ బంధమైనా రోజురోజుకూ మారుతూ ఉంటుంది. మనం నిర్లక్ష్యం చేస్తే దూరమవుతుంది. కాబట్టి మన జీవిత భాగస్వామితో అనుబంధాన్ని ప్రేమగా, శ్రద్ధగా చూసుకోవాలి. ఒక మంచి వివాహ బంధానికి ముఖ్యమైన అంశం సంభాషణ. మనసులో ఉన్న విషయాలను బహిరంగంగా చెప్పుకోవడం ద్వారా భావోద్వేగాలు సమతుల్యతలో ఉంటాయి. ఇది ఇద్దరినీ దగ్గర చేస్తుంది. అలాగే ఒకరినొకరు గౌరవించడం కూడా ఎంతో అవసరం. వివాహం వల్ల మన వ్యక్తిత్వాన్ని కోల్పోవాల్సిన పని లేదు. ప్రతి వ్యక్తికీ తన సొంత అభిప్రాయాలు ఉంటాయి. అవి భిన్నంగా ఉన్నా.. గౌరవించాలి. ఆ గౌరవం బంధాన్ని నిలబెట్టే శక్తిగా ఉంటుంది.ఇక నమ్మకం గురించి చెప్పాలంటే.. అది లేకుండా ఎలాంటి సంబంధం నిలవదు. భర్తా భార్యల మధ్య పరస్పర నమ్మకం పెరిగేలా మాట్లాడుకోవాలి. ఒకరి నమ్మకాన్ని మరొకరు దెబ్బతీయకుండా జాగ్రత్త పడాలి. నమ్మకమే బంధాన్ని బలంగా ఉంచుతుంది. వివాహం అనగా ఒకరి ప్రపంచంలో మరొకరిని కలిపేసుకోవడం కాదు. ప్రతి ఒక్కరికీ వ్యక్తిగతంగా ఎదిగే అవకాశం ఉండాలి. కొన్ని విషయాల్లో స్వేచ్ఛ ఇవ్వడం ద్వారా బంధం మరింత ఆరోగ్యంగా మారుతుంది. మానవ సంబంధాల్లో మనుషుల మధ్య అంచనాలు, అబద్ధాలు, అపార్థాలు సాధారణం. అప్పుడు క్షమించగలగడం ఎంతో అవసరం. చిన్నచిన్న సమస్యల్ని పట్టుకొని బంధాన్ని బలహీనంగా మార్చుకోవద్దు. వ్యక్తిగత లక్షణాలను అంగీకరించగలగడం ద్వారా మన హృదయంలో దయ, ప్రేమ పెరుగుతుంది. మన భాగస్వామిలో ఉన్న అసంపూర్ణతలను అంగీకరించగలగడం ద్వారా జీవితం మరింత సులభంగా సాగుతుంది. జీవిత భాగస్వామి చేసిన పనుల్ని బాధ్యతగా కాకుండా ప్రేమతో చూసుకోవాలి. మనకు చేయబడ్డ సహాయానికి కృతజ్ఞత చూపడం ద్వారా బంధం బలపడుతుంది. భార్యా భర్తలు ఒకే ఇంట్లో ఉన్నా.. కొన్ని ప్రత్యేకమైన సందర్భాలు కలిసి గడపడం అవసరం. కలిసి విహారయాత్రలు, భోజనాలు, లేదా మంచి సమయాన్ని గడపడం ద్వారా ప్రేమ మరింత పెరుగుతుంది. ఈ ప్రయాణంలో నవ్వు ఎంతో కీలకమైనది. ఒకరితో ఒకరు నవ్వుతూ మాట్లాడుకోవడం వల్ల మధ్యలో ఉండే ఒత్తిడులు పోతాయి. ఈ విధంగా సాన్నిహిత్యం పెరుగుతుంది. సద్గురు చెప్పిన ఈ సూచనలు వివాహ బంధాన్ని ప్రేమతో, శాంతితో నింపడానికి చాలా ఉపయోగపడతాయి. ఈ బంధం సాధారణంగా ఉండకూడదంటే, ఇద్దరూ ఒకరినొకరు అర్థం చేసుకునే మనసుతో, పరస్పర గౌరవంతో, క్షమించగల స్వభావంతో జీవించాలి. ఇలాంటి విలువలు ఉన్నప్పుడు మాత్రమే ఈ అనుబంధం బలంగా మారుతుంది.

# వివాదాస్పద రనౌట్... పాక్ బ్యాటర్ సల్మాన్ అలీ ఆఘాకు ఐసీసీ మందలింపు



బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో వన్డేలో పాకిస్థాన్ బ్యాటర్ సల్మాన్ ఆఘా ఐసీసీ చర్యలకు గురయ్యాడు. విచిత్ర రీతిలో రనౌట్ కావడంపై అసహనం వ్యక్తం చేస్తూ క్రికెట్ పరికరాలను దురుసుగా విసిరికొట్టినందుకు అతడిని మందలించడంతో పాటు, ఒక డిమెరిట్ పాయింట్‌ను జతచేశారు. శుక్రవారం షేర్-ఎ-బంగ్లా స్టేడియంలో ఈ ఘటన చోటుచేసుకుంది.సల్మాన్ ఆఘా, మహ్మద్ రిజ్వాన్ కలిసి 109 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. పాకిస్థాన్ ఇన్నింగ్స్ 39వ ఓవర్‌లో బంగ్లా కెప్టెన్ మెహిదీ హసన్ మిరాజ్ వేసిన బంతిని రిజ్వాన్ నెమ్మదిగా పుష్ చేశాడు. నాన్-స్ట్రైకర్ ఎండ్‌లో క్రీజు బయట ఉన్న పాక్ బ్యాటర్ ఆఘా వద్దకు బంతి దొర్లుకుంటూ వచ్చింది. అతడు బంతిని చేత్తో పట్టుకుని బౌలర్‌కు తిరిగి ఇవ్వబోయాడు. వెంటనే అప్రమత్తమైన మిరాజ్... ఆఘా కంటే ముందే ఆ బంతిని అందుకుని వికెట్లను గిరాటేశాడు. ఆఘా క్రీజు బయటే ఉండటంతో థర్డ్ అంపైర్ అతడిని రనౌట్‌గా ప్రకటించాడు.ఈ ఊహించని పరిణామంతో తీవ్ర నిరాశకు గురైన సల్మాన్ ఆఘా, పెవిలియన్‌కు వెళుతూ కోపంతో తన గ్లోవ్స్‌ను నేలకేసి కొట్టాడు. ఇది ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.2ను ఉల్లంఘించడమే. ఈ విషయంపై మ్యాచ్ రిఫరీ నేమూర్ రషీద్ 'ది డైలీ స్టార్'తో మాట్లాడుతూ.. "సల్మాన్‌కు గతంలో ఇలాంటి ప్రవర్తనకు పాల్పడిన చరిత్ర లేదు. అన్ని అంశాలను, ఐసీసీ నిబంధనలను పరిగణలోకి తీసుకుని అతడిని మందలించి, ఒక డిమెరిట్ పాయింట్ ఇచ్చాం" అని వివరించారు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 274 పరుగులకు ఆలౌటైంది. వర్షం కారణంగా బంగ్లాదేశ్ లక్ష్యాన్ని 32 ఓవర్లలో 243 పరుగులుగా నిర్దేశించగా, ఆ జట్టు కేవలం 114 పరుగులకే కుప్పకూలింది. దీంతో సిరీస్ 1-1తో సమం అయింది. ఆదివారం నిర్ణయాత్మక మూడో వన్డే జరగనుంది.

# అది వ్యూహాత్మకమే.. తప్పేమీ లేదు: వివాదాస్పద రనౌట్‌పై బంగ్లా కెప్టెన్ మిరాజ్

ఢాకా వేదికగా బంగ్లాదేశ్, పాకిస్థాన్ మధ్య జరిగిన రెండో వన్డేలో స్కోరు కంటే ఒకే ఒక్క సంఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. క్రీడాస్ఫూర్తికి, నిబంధనలకు మధ్య ఉన్న గీతను చెరిపేస్తూ బంగ్లా కెప్టెన్ మెహిదీ హసన్ మిరాజ్ చేసిన ఓ రనౌట్ పెను దుమారం రేపింది. ఈ ఘటనతో క్రీడాలోకంలో మరోసారి 'స్పిరిట్ ఆఫ్ క్రికెట్'పై వాడివేడి చర్చ మొదలైంది.

అసలేం జరిగిందంటే..!

పాకిస్థాన్ ఇన్నింగ్స్‌లో 39వ ఓవర్ వేస్తున్నాడు మిరాజ్. ఆ సమయంలో క్రీజులో మహమ్మద్ రిజ్వాన్, నాన్-స్ట్రైకర్ ఎండ్‌లో సల్మాన్ అలీ అఘా ఉన్నారు. రిజ్వాన్ ఆడిన బంతి నేరుగా బౌలర్ మిరాజ్ వైపు వచ్చింది. దాన్ని అతను కాలితో ఆపాడు. బంతిని తిరిగి బౌలర్‌కు ఇచ్చేందుకు నాన్-స్ట్రైకర్ అఘా క్రీజు దాటి ముందుకు వచ్చాడు. అయితే, అఘా బంతిని అందుకునేలోపే, మిరాజ్ వేగంగా దాన్ని తీసుకుని వికెట్లను గిరాటేశాడు. ఆ సమయంలో అఘా క్రీజు బయట ఉండటంతో థర్డ్ అంపైర్ అతన్ని ఔట్‌గా ప్రకటించాడు.ఈ అనూహ్య పరిణామంతో అఘా తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడు. కెప్టెన్ మిరాజ్, వికెట్ కీపర్ లిటన్ దాస్‌తో తీవ్రంగా వాగ్వాదానికి దిగాడు. పెవిలియన్ వైపు వెళుతూ తన హెల్మెట్, గ్లోవ్స్‌ను కోపంగా విసిరేశాడు. అప్పటివరకు మంచి స్థితిలో ఉన్న పాకిస్థాన్, ఈ వికెట్ తర్వాత కుప్పకూలింది. కేవలం 43 పరుగుల వ్యవధిలోనే చివరి 7 వికెట్లను కోల్పోయింది.

వ్యూహాత్మకమే తప్ప క్రీడాస్ఫూర్తికి విరుద్ధం కాదు: మిరాజ్

మ్యాచ్ అనంతరం ఈ వివాదంపై మిరాజ్ స్పందించాడు. తాను చేసింది వ్యూహంలో భాగమే తప్ప, క్రీడాస్ఫూర్తికి విరుద్ధం కాదని స్పష్టం చేశాడు. "అతను క్రీజుకు దూరంగా ఉన్నాడు. ఒకవేళ బంతిని నేను మిస్ చేసి ఉంటే, వాళ్లు పరుగు కోసం ప్రయత్నించేవారేమో. అందుకే నేను అలా ఆలోచించాను. అంతర్జాతీయ క్రికెట్‌లో ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. అతని ఉద్దేశం ఏమిటో నేను ఊహించలేను" అని తన చర్యను సమర్థించుకున్నాడు. బ్యాటర్ ఏకాగ్రత కోల్పోవడాన్ని తాను అవకాశంగా మలుచుకున్నానని వివరించాడు.ఈ మ్యాచ్‌లో పాక్ డీఎల్ఎస్ పద్ధతి ప్రకారం 128 పరుగుల తేడాతో గెలిచి సిరీస్‌ను సమం చేసినప్పటికీ, ఈ రనౌట్ వివాదమే ప్రధానంగా నిలిచింది. ఇది క్రీడాస్ఫూర్తికి విరుద్ధమని కొందరు మాజీ క్రికెటర్లు విమర్శిస్తుండగా, నిబంధనల ప్రకారం మిరాజ్ చేసింది సరైందేనని మరికొందరు వాదిస్తున్నారు. సిరీస్ నిర్ణయాత్మక చివరి మ్యాచ్‌పై ఈ ఘటన ప్రభావం కచ్చితంగా ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు.



# బ్యాడ్మింటన్ స్కోరింగ్ మార్పులపై వ్యతిరేకత వ్యక్తం చేసిన సైనా నెహ్వాల్



భారత బ్యాడ్మింటన్ దిగ్గజం సైనా నెహ్వాల్ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ సమాఖ్య ప్రతిపాదిస్తున్న స్కోరింగ్ మార్పులపై తన వ్యతిరేకతను వ్యక్తం చేసింది. ప్రస్తుతం అమల్లో ఉన్న 21 పాయింట్ల (3ఇ21) విధానాన్ని మార్చి, దాని స్థానంలో 15 పాయింట్ల (3ఇ15) విధానాన్ని తీసుకురావాలనే ఆలోచనను ఆమె తీవ్రంగా వ్యతిరేకించింది. పాత విధానమే (21 పాయింట్లు) క్రీడాకారుల ఓర్పును, ఆట అసలైన నైపుణ్యాన్ని పరీక్షిస్తుందని ఆమె అభిప్రాయపడింది. డెన్మార్క్‌లోని హెర్సెన్స్‌లో ఏప్రిల్ 25న జరగనున్న బీడబ్ల్యూఎఫ్ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ 15 పాయింట్ల విధానంపై ఓటింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో, ఇంటర్నేషనల్ మూమెంట్ టు యునైటెడ్ నేషన్స్ సలహాదారుగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సైనా, ఆట స్ఫూర్తిని కాపాడాలని పిలుపునిచ్చింది. 15 పాయింట్ల విధానం వల్ల ర్యాలీలు తగ్గిపోయి, ఆట నాణ్యత దెబ్బతినే అవకాశం ఉందని, ఇది కేవలం అదృష్టంపై ఆధారపడేలా మారుతుందని ఆమె ఆందోళన వ్యక్తం చేసింది. కాబట్టి, అధికారులు వాణిజ్య పరమైన కోణంలో కాకుండా... క్రీడాకారుల సంక్షేమం, ఆట సాంప్రదాయం వైపు నుంచి ఆలోచించాలని కోరింది.

## ఢిల్లీ క్యాపిటల్స్‌కు కెవిన్ పీటర్సన్ గుడ్ బై.. కామెంటరీ బాక్స్‌లో కలుసుకుందాం అంటూ కామెంట్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 19వ ఎడిషన్ ప్రారంభానికి ముందు ఢిల్లీ క్యాపిటల్స్ (డీసీ) ఫ్రాంచైజీకి వీడ్కోలు పలుకుతున్నట్టు ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ కెవిన్ పీటర్సన్ తెలిపాడు. జట్టు మెంటార్ బాధ్యతల నుంచి తాను తప్పుకుంటున్నట్లు శనివారం ప్రకటించాడు. అయితే, ఈ లీగ్ లో గతంలో మాదిరే కామెంటేటర్‌గా కొనసాగుతానని స్పష్టం చేశాడు.గతేడాది ఫిబ్రవరిలో ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం పీటర్సన్‌ను మెంటార్‌గా నియమించింది. హెడ్ కోచ్ హేమాంగ్ బదానీ, అసిస్టెంట్ కోచ్ మాథ్యూ మోట్, బౌలింగ్ కోచ్ మునాఫ్ పటేల్ వంటి సపోర్ట్ స్టాఫ్‌తో కలిసి కేపీ పనిచేశాడు. "ఈ ఐపీఎల్ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు మెంటార్‌గా కొనసాగలేను. ఈ బాధ్యతలకు అవసరమైన సమయాన్ని కేటాయించలేకపోతున్నాను. ఆటగాళ్లందరికీ శుభాకాంక్షలు. అయితే, కామెంటరీ బాక్స్‌లో మళ్లీ కలుస్తాను" అని 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశాడు.దక్షిణాఫ్రికాలో జన్మించిన పీటర్సన్, ఇంగ్లండ్ తరఫున 104 టెస్టులు, 136 వన్డేలు ఆడాడు. 2010 టీ20 ప్రపంచకప్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచి ఇంగ్లండ్‌కు తొలి ఐసీసీ ట్రోఫీని అందించడంలో కీలక పాత్ర పోషించాడు. ఐపీఎల్‌లో ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్, పుణే జట్లకు ప్రాతినిధ్యం వహించాడు.ఇదిలా ఉండగా, బీసీసీఐ ఐపీఎల్ 2026 తొలి దశ షెడ్యూల్‌ను బుధవారం విడుదల చేసింది. మార్చి 28 నుంచి ఏప్రిల్ 12 వరకు 20 మ్యాచ్‌లు జరగనున్నాయి. మార్చి 28న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగే తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ), సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్) జట్లు తలపడనున్నాయి. కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల కారణంగా పూర్తి షెడ్యూల్‌ను తర్వాత ప్రకటిస్తామని బీసీసీఐ తెలిపింది.



సాక్షితే
తెలుగు దినపత్రిక



## పండంటి బిడ్డకు జన్మనిచ్చిన సినీ నటి పూర్ణ

టాలీవుడ్ నటి, 'ఢీ' ఫేమ్ పూర్ణ (షామ్నా ఖాసిమ్) తన అభిమానులతో ఒక సంతోషకరమైన వార్తను పంచుకున్నారు. ఆమె రెండోసారి తల్లి అయ్యారు. ఈ ఉదయం 4.25 గంటలకు ఒక పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చినట్లు సోషల్ మీడియా వేదికగా ఆమె ప్రకటించారు. తన జీవితంలోకి వచ్చిన ఈ చిన్నారి అపురూపమైన కానుక అని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా డెలివరీ సాఫీగా జరిగినందుకు దేవుడికి, ఆసుపత్రి సిబ్బందికి పూర్ణ తన కృతజ్ఞతలు తెలిపారు.పూర్ణకు 2022లో దుబాయ్ వ్యాపారవేత్త షానిద్ ఆసిఫ్ అలీతో వివాహం జరిగింది. వీరికి 2023లో బాబు హమ్దాన్ జన్మించాడు. ఇప్పుడు మరోసారి తల్లి అయినట్టు పూర్ణ తీపి కబురు అందించారు. ఈ సందర్భంగా సినీ తారలు, అభిమానులు పూర్ణ దంపతులకు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలుపుతున్నారు.

## ఆదిత్య, యామీల పతనం కోసం ఇండస్ట్రీ వేచి చూస్తోంది: రామ్ గోపాల్ వర్మ

సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి తనదైన శైలిలో చేసిన వ్యాఖ్యలు అటు బాలీవుడ్, ఇటు టాలీవుడ్‌లో వేడిని పుట్టిస్తున్నాయి. ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు ఆదిత్య ధర్ ప్రతిభను ఆకాశానికెత్తుతూనే, చిత్ర పరిశ్రమలో ఆయన ఎదుర్కొంటున్న అసూయను వర్మ బయటపెట్టారు. ఆదిత్య ధర్, ఆయన భార్య, నటి యామీ గౌతమ్‌ల పతనం కోసం పరిశ్రమ మొత్తం వేచి చూస్తోందని వర్మ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనంగా మారాయి. ఆదిత్య ధర్ తెరకెక్కించిన స్పై థ్రిల్లర్ 'ధురంధర్' చూసినప్పటి నుండి తాను ఆయనకు అభిమానిని అయిపోయానని వర్మ చెప్పుకొచ్చారు.ఆదిత్య ధర్ సినిమా మేకింగ్‌లో సరికొత్త పద్ధతులను, కథ చెప్పే తీరులో కొత్త గ్రామర్‌ను ప్రవేశపెట్టారని వర్మ కొనియాడారు. ఆయన ప్రభావం ఎంతలా ఉందంటే, టాలీవుడ్‌లో రాబోయే పలు భారీ బడ్జెట్ యాక్షన్ సినిమాలు 'ధురంధర్' మేకింగ్ స్టైల్‌ను చూసి తమ షూటింగ్‌లను ఆపేసి మరీ రీ-షూటింగ్ చేసుకుంటున్నాయని వెల్లడించారు. దీనివల్ల నిర్మాతల పై బడ్జెట్ భారం పడుతోందని, అందుకే పరిశ్రమకు ఆయనపై కోపం, అసూయ పెరిగిపోయాయని వర్మ విశ్లేషించారు. ఆదిత్య, యామీలు ఎప్పుడు తప్పు చేస్తారా? అని అందరూ ఎదురుచూస్తున్నారని ఆయన షాకింగ్ కామెంట్స్ చేశారు. ఈ వ్యాఖ్యలపై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తూ వర్మను విమర్శిస్తున్నారు. రణ్‌వీర్ సింగ్ హీరోగా వచ్చిన 'ధురంధర్' మొదటి భాగం ప్రపంచవ్యాప్తంగా రూ. 1300 కోట్లకు పైగా వసూళ్లు సాధించి రికార్డు సృష్టించగా, ఇప్పుడు దాని సీక్వెల్ 'ధురంధర్: ది రివెంజ్' విడుదలకు సిద్ధమైంది. నిజానికి ఈ సినిమా యష్ నటించిన 'టాక్సిక్'తో తలపడాల్సి ఉండగా, అది వాయిదా పడటంతో ఇప్పుడు పవన్ కల్యాణ్ మోస్ట్ అవేటెడ్ మూవీ 'ఉస్తాద్ భగత్ సింగ్'తో పోటీ పడబోతోంది. మార్చి 19న ఈ రెండు భారీ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఢీకొట్టబోతుండటంతో సినీ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.






# రణవీర్ తో కలిసి నటించడం నా డ్రీమ్: భూమి పెడ్నేకర్

బాలీవుడ్ నటి భూమి పెడ్నేకర్ తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన మనసులోని మాటను బయటపెట్టారు. రణ్‌వీర్ సింగ్ నటించిన స్పై థ్రిల్లర్ 'ధురంధర్' చూసిన తర్వాత ఆ సినిమా మేకింగ్‌కు తాను ఫిదా అయ్యానని, దర్శకుడు ఆదిత్య ధర్, రణ్‌వీర్ సింగ్‌లతో కలిసి పనిచేయడం తన కల అని ఆమె పేర్కొన్నారు. సాధారణంగా మితిమీరిన మాస్ ఎలిమెంట్స్ ఉండే చిత్రాలు చూస్తే తనకు నిద్ర వస్తుందని, కానీ 'ధురంధర్' మాత్రం తనను కట్టిపడేసిందని భూమి నిజాయతీగా చెప్పారు. సినిమా కలెక్షన్ల ధోరణిపై కూడా భూమి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పరిశ్రమలో 'ఓపెనింగ్ వీకెండ్' కలెక్షన్ల ఆధారంగానే సినిమా ఫలితాన్ని నిర్ణయించేస్తున్నారని, దీనివల్ల కంటెంట్ ఉన్న చిన్న సినిమాలు థియేటర్లలో నిలబడలేకపోతున్నాయని ఆమె విశ్లేషించారు. మంచి కంటెంట్ ఉన్న చిత్రాలు నెమ్మదిగా ప్రేక్షకాదరణ పొందుతాయని, కానీ శుక్రవారం నాటి అంకెలను చూసి జడ్జిమెంట్ ఇవ్వడం సరికాదని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఆమె ఇమ్రాన్ ఖాన్ చాలా కాలం తర్వాత తిరిగి వెండితెరపైకి వస్తున్న 'అధూరే హమ్ అధూరే తుమ్' చిత్రంలో నటిస్తున్నారు.

Printed,Published and Owned by : K.MANJULATHA / EDITOR : BEERAM TEJOMURTHY PRINTED AT : SREE SESHA SAI ENTERPRISES,plot no-19,ida,balanagar PUBLISHED AT PLOT NO-128 B, gajularamaram, shapurnagar, suraram, medchal district, ts-500055. RNI NO - TELTEL/2017/73751. CELL NO : 9912188899. EMAIL : sakshithanews@gmail.com